# చేదునిజం

దుగ్గరాలభాయ



కాలింగ్ బెల్ అదే పనిగా మ్రోగుతుంటే వెళ్ళి తలుపు తెరిచిందామె. ఎదురుగుండా పాతికేళ్ళు నిండిన స్త్రీ.

నమస్తే' అంది అపరిచిత వ్యక్తి.

'నమస్తే' ప్రశ్నార్ధకంగా చూస్తుండిపోయిందామె.

నా పేరు 'మనోరమ' ఈ ప్రక్క ఇంట్లో ఉంటున్నాము; ఇక్కడే ఉమెన్స్ కాలేజిలో లెకురర్‌గా పని చేస్తున్నాను.

"అలాగా" నవ్వుతూ ఆప్యాయంగా చూచిందామె.

'ఎప్పటి కప్పుడు వచ్చి పరిచయము చేసుకుందామని అనుకుంటూనే ఉంటాను, కాని ఒక్కక్షణం తీరి బావదంటే నమ్మండి;" అంటూ ఆమె కళ్ళలోకి చూసింది మనోరమ.

"అవును; అటు ఉద్యోగమూ ఇటు సంసారము రెండూ చూసుకోవటం కష్టమే" అను నయంగా అంది ఆమె.

అలా ప్రారంభమైన పరిచయం సన్నిహితంగా మారింది. మనోరమ తన ఇంటికి రాక పూర్వం ఆమె ఎవరో తెలుసుకోవాలన్న ఉత్సాహం అమితంగా ఉండేది ఆమెకి. ఎప్పుడేనా ఓరోజు వాళ్ళింటి కెళ్ళి రావాలి అని చాలాసార్లు అనుకుంది కూడాను. కాని ఉన్నట్టుండి ఓరోజు మనోరమే వచ్చి తనని తను పరిచయం చేసుకుంది. వాళ్ల కాలేజీ ఫండుకోసం 'హేమసులోచన' నృత్య ప్రదర్శన ఉంది అంటూ ఏవో రెండు టిక్కెట్లు కూడా అంటగట్టింది.

'అక్కయ్యా!' అంటూ మనోరమ పిలుస్తూంటే ఆమెలో ఏదో తెలియని ఆత్మీయత సన్నగా పెలువరిం వచ్చేది. మనోరమ ఎవరో తెలియకముందు నిద్ర లేవగానే మేడమీది కిటికీలో నుండి ఆ ఇంటి వేపే చూస్తూ కూర్చునేది.

తెలుగున్నరకల్లా ఆ ఎదుటి డాబా ఇంట్లో లైటు వెలుగుతుంది. ఆ ఇల్లాలు లేచి భర్తను లేపుతుంది, పిల్లల్ని లేపుతుంది, వాళ్ళు నలుగురూ కూర్చుని ఐదున్నర వరకు ఎవరి పనులు వాళ్ళు చూసుకుంటారు. ఆ పిల్లలు చదువుకుంటారు. ఇల్లాలు, ఆవిడ భర్తా ఏవో నోట్సులు వ్రాసుకుంటారు. ఇవన్నీ మేడ గదిలో కిటికీ దగ్గర కూర్చుంటే ఆమెకు కన్పిస్తూనే ఉంటాయి.

ఆ ఇల్లాలు కిచన్ గదిలో స్టౌవ్ వెలిగించి వస్తుంది; అందరూ కలిసి ముఖాలు కడుక్కుంటారు. పాలవాడు పాలు పోసి వెళతాడు. ఆవిడ కాఫీ కాచేప్పటికి ఆయన పిల్లలిద్దరికీ స్నానం చేయించి తనూ చేస్తాడు. ఆవిడ ఎసరు పెట్టి స్నానం చెయ్యటానికి వెళ్ళిపోతుంది. ఆవిడ స్నానం చేసేప్పటికి ఆయన టేబుల్‌మీద కూరలు తరుగుతుంటాడు. అప్పుడు అందరూ కూర్చుని కాఫీ త్రాగుతారు.

పిల్లలు బల్లమీద కూర్చుని చదువుకుంటుండగా ఆమె కూరలు పొయ్యిమీద వేసి ఇద్దరూ కలిసి ఇల్లు సర్దుతారు ఆవిడ తలదువ్వుకుని ఆడపిల్లకు తలదువ్వుతుంది. అప్పటికి ఎనిమిదిన్నర. మిగతా అవనీ ఈవనీ అయ్యేప్పటికి తొమ్మిదవుతుంది. అందరూ బట్టలేసుకుని రెడీగా టేబుల్ ముందు కూర్చుంటారు. వాళ్ళు కబుర్లు చెప్పుకుంటూ భోంచేసేప్పటికి తొమ్మిదిన్నర. ఆదరా బాదరా అందరూ బయటకొస్తారు. ఇల్లాలు ఇంటికి తాళం కప్ప తగిలిస్తుంది.

టైముకి రోజూ రిక్షా వచ్చి ఆగుతుంది, అతను ఆ ఇల్లాలు, పిల్లవాడు పిల్ల నల్గురూ వెళ్ళిపోతారు. మళ్ళా సాయంత్రం రొటీన్.

"పాపం ఆవిడకి తీరికెలా ఉంటుంది?" అనుకునేది ఆమె. వీలైనప్పుడల్లా ఆ కిటికీ దగ్గర నిలబడి ఆ ఇంటివేపు. ఆ దంపతుల ముచ్చటలు, ఆ పిల్లల అల్లరి, వాళ్ళ అనురాగమూ అన్నీ చాటుగా కనిపెడుతూనే ఉండేది. ముచ్చటైన సంసారం. జీవితమంటే అలా ఉండాలనుకుంటుందామె.

ఆదివారం వాళ్ళకెంతో సరదాదినం, అందరూ కలిసి సాయంత్రం నాల్గింటికి బయటకెళ్ళిపోతారు సినిమాకో, షికారుకో, రాత్రి తొమ్మిదింటికి కాని రారు.

"ఏమ్మా! ఇలా పనులలో సతమతం కాకపోతే మీ అత్తగారిని రమ్మనరాదూ" అంటూ నవ్వుతూనే అంది.

"ఆ! ఎందుకండీ మాపని మాకు సరదాగానే ఉంటుంది. అక్కడికీ వారుకూడా సగం పని అందుకుంటారు. మా అత్తగారు ఎప్పుడు మా ఇంటికి రాలేదు. మా వివాహం ఆయన తరఫున వాళ్ళకిష్టంలేదు. ప్రతి శలవులకీ మా అమ్మగారింటికో అన్నలఇంటికో అక్కలదగ్గరకో వెడుతూనే ఉంటాము. నాకు నల్గురన్నయ్యలూ, ఇద్దరక్కయ్యలూనూ. నాన్నగారు అందరికీ చదువులు చెప్పించారు. ఆయనకది ఇష్టం, మావివాహం మావాళ్ళ కిష్టమే గాని మా అత్తగారివేపెవ్వరూ మా గడప తొక్కరు. అలాగని మేం బ్రతకలేక పోతున్నామా? వాళ్ళ మాట కాదని నన్ను వివాహం చేసుకున్నందుకు ఆస్తిఅంతా కూతురిపేర వ్రాసేశారు మామగారు. మా మనస్సుల్లో మంచితనమూ ప్రేమ అభిమానము ఉండాలికాని మాకా ఆస్తులెందుకు.?" అంటూ హాయిగానవ్వేస్తున్న మనోరమ ముఖంలోకి వెలితిగా వెతగా చూస్తుండిపోయిందామె.

మనోరమని గుమ్మందాకా సాగనంపి వెనక్కి వచ్చికుర్చీలో కూలబడింది.

ఆమెలో దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహిస్తూంది. మనసంతా దహించుకుపోతోంది. ఏదో తెలియని వెలితి ఏదో తెలియని బాధ జీవితంమీద తనకి ఎందుకో విరక్తి అసహ్యం పుడుతోంది. తను ఇంతవరకు జీవితంలో ఏమిటి సాధించగల్గింది? పుట్టింది పెరిగింది. ఎం. ఎ. డిగ్రీ తీసుకుంది పెళ్ళి చేసుకుంది. పిల్లల్ని కంది. ఇవేనా జీవితానికి ముఖ్యం? ఇవేనా జీవితానికి ఆనందం, తృప్తి? ఇన్నాళ్ళూ అదేనేమో అనుకుంటూ ఆత్మవంచన చేసుకుంటూ అసంతృప్తినే తృప్తిగా మార్చుకుంటూ జీవచ్ఛవంలా బ్రతుకుతూనే వుంది.

తను ఏవంగా ఆలోచిస్తూందా? ఛ అదేం లేదు. అసంతృప్తితో సంతృప్తా? అంతేనేమో? మనసు ఘోషపెడుతూంది. అదేంవిగా తనెందుకిలా ఆలోచిస్తోంది? వారంరోజుల్లో తన ఆలోచనలు పెరిగి పెద్దవై ఎందుకిలా విషవృక్షంలా పాతుకుపోతున్నాయి? అదే ఆమెలోని యావ.

మనోరమా - రామారావుల సంసారం చూసిన దగ్గరనుండి అది అలా పెరిగి పెద్దదై పోతూంది. నిజంగా అది స్వర్గసీమలాంటి సంసారం, అది చూస్తూనే కడుపు నిండిపోతుంది. కాని.. కాని తనజీవితం?

అది పంజరంలో రామచిలుకలాటిది, తనపుటకే అలాటిదేమో? ధనికవర్గంలో పుట్టటమంత హీనం నైచ్యం మరెక్కడా ఉండదు. పైన పటారం లోన లొటారంలాటి జీవితం. ఉదాహరణకి తన జీవితం తీసుకుంటేనే కనబడుతుందిగదా?

ఒక్కసారిగా చిన్న తనపు తన జీవితంలోకి జారిపోయింది ఆమె. తను పుట్టటమే పేరుప్రతిష్టలుగల ధనికకుటుంబంలో పుట్టింది. పుట్టిననాటినుండి ఊహ వచ్చేవరకు ఆయాల చేతుల్లోనే లాలనా పాలనా అనుభవించింది. ఊహ నిండుగా తెలిసే నాటికి ఇంగ్లీషుస్కూల్లో పడేశారు.

రోజూ ఆయాలచేతుల్లోనే స్నానంపానంపూర్తి చేసుకుని పుస్తకాల బాగ్ పుచ్చుకునేప్పటికి డ్రైవర్ రాములు కారుతోసహా తయారు. స్కూలు దగ్గర దిగడం ఆలస్యం సర్వస్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో పిచ్చుల పిడిగా విహరించేది సాయంత్రమవుతుందిగానే గుండెలు పీచు పీచు మంటూ ఉండేవి సాయంత్రం అయ్యిందంటే మళ్ళీ డ్రైవర్ రాములు కారుతో సహా ప్రత్యక్షమవటం చూస్తే చికాకనిపించేది. కారులో కిక్కురుమనకుండా వెళ్ళి కూర్చోవాలి. సరదాగా ఆడుకోవటంలేదు పాడుకోవటం లేదు. ఏడుపు ముంచుకొచ్చేది.

ఇంటికిచేరగానే ఆయాలు రాక్షసుల్లాఎదురొచ్చి గాట్టెక్కేశేవారు. తప్పించుకోటానికి ప్రయత్నించినా గింజుకుంటున్నా స్నానం పూర్తి చేయించేవారు. మంచిని సాయంత్రం దుస్తులు తొడిగి తల దువ్వి మిల్కు బిస్కట్సు ఇచ్చేవారు; అవీ కొలతే. వారానికి రెండుసార్లు డాక్టరొచ్చి ఆరోగ్యం విషయం కనుక్కునేవాడు.

ప్రతి విషయంలోనూ రూల్సే, ప్రతి పనీ కుటుంబం, గౌరవం అన్న మాటలు గుర్తుంచుకుని మసలవలసి వచ్చేది. కనీసం స్వతంత్రించి అక్కగదిలోకి గాని, అన్న గదిలోకి గాని, చివరకి అమ్మా నాన్న గదిలోకి కూడా వెళ్ళటానికి వీల్లేదు. ప్రతిదీ ఆయా ద్వారా కబురు పంపాలి. ఆ తరువాత కామన్ హాలులో కలుసుకోవటం. కనీసం తను పుట్టి పెరిగిన తరువాత అమ్మా నాన్నల గదిలోకి సంవత్సరానికి ఒక్కసారయినా వెళ్ళిందో లేదో జ్ఞాపకంలేదు, వెళ్ళవలసిన అవుసరం కూడా కలుగలేదు అడుగు వేస్తే ఆయాలు పిలిస్తే పలికే నౌకర్లు కదిలితే కారు, మెదిలితే డబ్బు అలాటి పరిస్థితుల్లో అమ్మా, నాన్నల అవుసరం ఎంతవరకు? అయినా ఏమిటో ఆ ఇంట్లో సౌఖ్యం ఉన్న ఆనందం లేదు అన్నీ ఉన్న ఆత్మకి సంతృప్తిలేదు.

ఇద్దరక్కలకీ పదిహేనేళ్ళ వయసప్పుడే వివాహం అయిపోయింది. ఎవళ్ళ కాపరానికి వాళ్లు అప్పుడే వెళ్ళిపోయారు, తన వివాహానికి ముందే అన్నయ్య వివాహం కూడా అయిపోయింది. తనకొక్కదానికే ఇరవై ఏళ్ళు నిండాక కాని వివాహం చెయ్యలేదు. అందుకు తన చదువే కాకుండా, తన విముఖత కూడా ఉంది.

ఆ వూరి కాన్వెంటులో ఫిఫ్తుస్టాండర్డు పాస్ కాగానే మెడ్రాసు కాన్వెంటు హాస్టల్లో చేర్పించారు. అప్పటికి తన వయసు మహాఉంటే పదేళ్ళు నిండి ఉంటాయేమో. అక్కడ కూడా హాయిగానే ఉంది. ఎక్కడైనాసరే తన ఇంటికంటే నయమే అనుకుంది తృప్తిగా గాలి పీలుస్తూ.

ఆడుతూ పాడుతూ హాస్టలు జీవితం ఐదేళ్లా ఎంతో ఆనందంగా గడిపేసింది తను.

మెట్రిక్ పరీక్షలు వ్రాసి రైలెక్కినాక స్నేహితురాలి ముఖంలోకి దీనంగా చూస్తూ.

'అరుణా మళ్ళా ఇలాటి జీవితాన్ని గడపలేమేమొ కదూ?' అంది.

అరుణ కళ్ళలో నీళ్ళే సమాధానంగా నిలిచాయి రోజా. మెట్రిక్ పాసకాగానే "మేరీస్ స్టెల్లాలో చదువుతాను నాన్నా" అంటూ తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పేసింది.

"పిల్లేను ఇంత దగ్గరగ లేడీస్ కాలేజి పెట్టుకుని మళ్ళీ అంతదూరం ఎందుకు?" అంటూ ఊరి దగ్గర కాలేజీలో చేర్పించారు.

'సరే ఎక్కడైనా హాస్టలు లైఫేకదా! కాకపోతే ప్రియాతి ప్రియమైన స్నేహితురాలు అరుణ తనకు దూరంగా ఉండిపోతుంది.' అనుకుంటూ బాధపడింది

ఇద్దరూ దూరంగా ఉండేవారన్నమాటేగాని రెండు రోజులకోసారి ఉత్తరానికి ప్రత్యుత్తరం అందుకుని సంతృప్తిపడేవారు. అలాదూరంగా ఉంటేనే మమతలు పెరిగి పెద్దవైనట్లనిపించేది.

'ఆహా! ఈ జీవితం ఎంత ఆనందకరమైనది; ఇంక ఈజారిపోతున్నా జీవితం కలలో అనుభవించాల్సిందే కాబోలు. ఇంత స్వేచ్ఛగా ఆనందంగా ఉన్న ఈ జీవితాన్ని తల్చుకుంటూండగానే మరో నాలుగేళ్ళు గడిచిపోయాయి.

'బి. ఏ. పరీక్షలు వ్రాసినాక అరుణ జీవితం అన్నయ్య జీవితంతో ముడి పడిపోయింది. తరు


## దగ్గు నివారిణి

తిరిగి పెట్టకుండా దగ్గును ఇప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157-15. ట్రయల్ రు. 24-97.

## చెవుడు

పూర్తి కోర్సు ద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 24-97.

## కంటిలోని పొర

పక్వమైనను కాకపోయినను ఆపరేషన్ లేకుండా రు. 87-07 పై. లకు తప్పక నయం చేయబడును.

## ఉబ్బస వ్యాధి

ఉబ్బసముతో అనేక సంవత్సరములనుండి బాధపడుచున్నవారికి కల్పతరువు. కఫమును ఊపిరితిత్తులలో నుంచి తీసివేసి వ్యాధిని తగ్గించుటకు గ్యారంటీ చికిత్సకు రు. 107-97. ట్రయల్ రు. 24-97.

## కుష్ఠవ్యాధి

కుష్ఠవ్యాధి ఏ స్థితిలో నున్నను తిరిగి రాకుండ పదిహేను రోజుల గ్యారంటీ చికిత్స. లోనికి సేవించు మందు. రు. 37-97.

## మూలశంక

మూలశంకతో అనేక సంవత్సరములనుండి బాధపడుచూ రక్తము కోల్పోవుతున్నవారికి ఆపరేషన్ లేకుండ చికిత్స. పూర్తికోర్సు రు. 24-97.

జాబులు ఇంగ్లీషులో వ్రాయండి:

Dr Sherman F. C. S.,
(U. S. A.)
181 R. N. Guha Road,
Culcutta - 8.

వాత తన పెళ్ళి వాయిదావి ప్రాధేయ పూర్వకంగా తండ్రిని ఒప్పించి విశాఖలో ఎం. ఏ. లో చేరింది. ఎం. ఏ. చదువుతుండగానే పెళ్ళిసంబంధాలు చూస్తున్నామంటూ వ్రాశారు.

'ఏమైనాసరే ఈచదువు పూర్తికావాలి" అంటూ తిరుగు సమాధానం వ్రాసింది తను.

ఎం. ఏ. ప్రీవియస్ అయ్యేనాటికి తన పెళ్ళి రాజారావుతో స్థిరపడింది. అప్పటికి తను గోపాల్ ప్రేమలో కొట్టుకు లాడుతూంది. తండ్రి చండశాస నుడు: అందుకే భయపడిపోయింది. అలా అను కుని పిరికిగా గోపాల్‌ని ప్రేమించటం మానసూ లేక పోయింది.

వేసవి శెలవులకని ఇంటికి వెళ్ళినపుడు చెప్పా లనుకుంది, అవిషయాన్నైనా ఎలాచెప్పాలి? అమ్మా నాన్న ఇద్దరు వున్నప్పుడైతే మంచిదేమో అను కుని సాయంత్రం అమ్మా నాన్న తోటలో కబుర్లు చెప్పుకుంటున్న సమయం కనిపెట్టి వెళ్ళింది.

గుండెలు గుబగుబ లాడుతుండగా తన ప్రేమ విషయాన్ని అతి జాగ్రత్తగా బయటపెట్టింది.

ఆ మాట విన్న అమ్మా నాన్నా ముందు తెల్ల బోయారు. వెంటనేతేరుకుని గోపాల్ విషయాలన్నీ అడిగారు. అన్నీ విన్న తరువాత పెద్దగ నవ్వారు, నాన్న ఈ తడవ తెల్లబోవటం తన వంతైంది.

పిచ్చిదానా "

ఆ సంబోధనకి భయంగా కళ్ళెత్తింది.

"ఇదేనా నువ్వు తెల్సుకున్నది? అందమైన వాడే, చదువుకున్నవాడే అన్నిటికీ మించి నీకు నచ్చినవాడే. అన్నీ బాగానే ఉన్నాయి. అతని కుటుంబం. సాంప్రదాయం అవుసరం లేదనుకు న్నావా? జీవితంలో నచ్చినవాడిని చేసుకోగానే సరి పోతుందా? నువ్వు బ్రతుకుతున్నది సంఘపు కట్టు బాట్లలో అన్న విషయాన్ని మర్చిపోతున్నావు. పేద వాడిని వెనకా ముందూ ఎవరూ లేనివాళ్ళని చేసు కుని సుఖాన్ని కాదు ఆహ్వానించేది కష్టాన్నే అంటూ ఆపేశారు నాన్న.

'అతనిలో అన్ని ఉండగా వెనుకటి కుటుంబ సాంప్రదాయాల మాటెందుకు? మే మిద్దరం ఉద్యోగం చేసుకుంటే మా బ్రతుకు మేము బ్రతక లేమంటారా?" ధైర్యంగా కళ్ళు మూసుకుని అడి గేసిందానాడు.

తన ఈ ప్రశ్నకి తండ్రి కొంచెం ఆశ్చర్య పోయిన మాట వాస్తవమే కాని వెంటనే ఆయన కనుబొమలు ముడుచుకు పోయాయి.

ఇంకా చిన్నదానివి; అర్థం చేసికో తెలియక పోతే చెప్తున్నాను విను, ఇప్పటికే నీకు సంబంధం స్థిరపడిపోయింది.

'చదవేస్తే ఉన్న మతి పోయిందట వెనకటికి నీలాటి దానికే పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యక తిన్నగ చదివి బయటికి రా. రాజారావుకి మాత్ర మేం తక్కువయ్యిందని కాదంటావు? చదువులోనా ఎం. ఏ. ఎల్. ఎల్. బి. అందమా అంటే నీకన్నా తక్కువ వాడేంకాదు. ఆస్థిమాట కొస్తే పెద్ద పెద ఫారిన్ సంబంధమైన వ్యాపారాలు. ఎటు చూసినా వంకలేని సంబంధమిది వచ్చిందాన్ని చెడగొట్టు కోవటం కాకపోతే నీకు ఈ బుద్ధేమిటి?' కర్ణ కఠోరంగా అతి భయంకరంగా ఉన్నాయామాటలు.

ఇంక తన మాటలు తనలోనే ఉండిపోయాయి గుండెలు ఆగిపోతున్నట్టనిపించింది. కళ్ళనీరు తిరుగుతుండగా నాన్నగారు హోండ్‌సిక్ ఊపుకుంటూ వెళ్ళిపోయారు. అమ్మ బొమ్మలా అలానే కూర్చుండి పోయింది. తను ఛటుక్కున వెనక్కి తిరిగి చకచక గదిలోకి పోయి తలుపులు బిగించి ఎంతసేపు ఏడ్చిందో తనకే తెలియదు.

ఆయావచ్చి తలుపు తట్టి 'అమ్మాగారు భోజ నానికి రమ్మంటున్నారు. రండి' అంటూ వెళ్ళి పోయాడు అప్పటికి గాని ఈ ప్రపంచంలో పడ లేదు. టైము చూస్తే ఎనిమిదిన్నరయింది భోజనం చెయ్యాలని లేదు లేకపోయినా వెళ్ళాలి వెళ్ళక పోతే సంజాయిషీలు చెప్పుకోవాలి పెదవి ప్రయత్నం పెదవ కొంచం విరుచుకుంటూనే ముఖం కడుక్కుని భయం భయంగానే భోజనానికి వెళ్ళిందా రోజు.

అప్పటికే అన్నయ్య వదినా అమ్మా, నాన్నా అందరూ టేబుల్ ముందు కూర్చున్నారు. తనని ఆలస్యం కాలేదనుకుంటూ వెళ్ళి తలవంచుకుని కూర్చుంది. అన్నం సహించటం లేదు. అన్నీ తన కిష్టమైనవే వంటకాలు చిప్స్ టమోటా సూప్ ఆమ్లెట్ అయినా సరిగా నోట్లో పెట్టుకోలేక పోయింది అన్నంలోనే చేతులు కడుక్కుంది. అంతా అమ్మా నాన్న గమనిస్తూనే ఉన్నారు.

అయితేనేం? భయమా? అనుకుంటే లంత లోనే భయం పుట్టుకొచ్చింది.

భోజనాలయ్యాక అమ్మా, నాన్న, అన్నయ్య ముగ్గురూ కామన్ హాలులో కెళ్ళారు. తనుమాత్రం తల వంచుకుని తన రూమ్‌లోకెళ్ళిపోయింది

చిన్నగా శబ్దమైతే కిటికీలోంచి బైటకు చూస్తున్న చూపులు మరల్చి తల త్రిప్పి చూసింది - ఎదురుగా వదిన. తలుపులు మూసివచ్చి తన ప్రక్కగా కూర్చుంది ప్రశ్నార్థకంగా చూస్తున్న తనకు సమా ధానంగా —

'చూడు పద్మా మనిద్దరం ఒకటే వయసు వాళ్ళం, వదినా ఆడపడుచులం. అన్నిటికీ మించి స్నేహితురాళ్ళం, నీ బాధ నాకు చెప్పకూడదా? నన్ను కూడా పంచుకోనీవా? సహాయం చెయ్యలేని అసహాయురాలినైనా సానుభూతైనా చూపలేనను కున్నావా? ప్రాధేయ పూర్వకంగా తన చేతిని నిమురుతూ కళ్ళలోకి చూస్తూ అడిగింది అరుణ. నిర్లిప్తంగా నవ్వింది తను

ఇందులో చెప్పేందుకేముంది వదినా నా జీవి తమే ఇంత, ఇలాటి ఇళ్ళలో పుట్టినందుకు బాధ పడుతున్నాను అరూ

ఈసారి నిర్లిప్తంగా నవ్వటం అరుణ వంతైంది.

పిచ్చిదానా ఇలాటి కుటుంబాల్లో పుట్టిన ప్రతి ఆడపిల్ల జీవితమూ ఇంతే పద్మా ' అంటున్న అరుణ చూపులో ఏదో తెలియని వెలితి చూసింది తను. అంతలో అదిదే అందుకుంది.

అదే మధ్య తరగతి కుటుంబాలో చూడు ఆర్థి కంగా కొంత బాధకుగురియైనా వాళ్ళల్లో ఆనందం ఉరకలు వేస్తుంది ఆడవాళ్ళు, మగవాళ్ళు కావల సింది చదువుకోవటం చేతనైన ఉద్యోగాలు చెయ్యటం అందిన జీవితానందాన్నందుకుని హాయిగా గడపటం, తిరిగి వాళ్ళ పిల్లలకు కూడా అంతే అదే రొటేషన్. వెనకా ముందూ ఆస్థి పాస్తులతో సంబంధాలుండవనే ఉండవు.

పెళ్ళి అనే కూలీ నాలి చేసుకునే పేదవాళ్ళల్లో చూసి అదా పడి సమానంగా కష్టపడతారు. సంపా యిస్తారు. తింటారు. త్రాగుతారు గంతులేస్తారు. వాళ్ళకి ఎవరైనా ఒకటే పైగా వాళ్ళలో స్త్రీకి ఎదురు వోలి ఇచ్చి పెళ్ళాడటం కూడా ఉంది ఇష్టం లేనప్పుడు విడిపోవటంకూడా వాళ్ళకు తప్పేమి కాదు ఎటుతిరిగి మనలాటి వాళ్ళకే ఈ తిప్పలన్నీ అంటున్న అరుణ ముఖంలోకి చూడలేక పోయింది.

అదికాదా ఎందుకిలా విషాదంగా చెప్తున్నావు? నాజీవితం కూడా ఏమైనా. .' అంటూ ఆగిపోయింది.

అరుణ మాట్లాడలేదు. ఒక్కసారి తనవంక నిశితంగాచూసి తలత్రిప్పుకుంది 'జీవితం అంటే ఏమిటో ఇప్పుడిప్పుడే అర్థంచేసికుంటున్నాను పద్మా ఈ జీవితం అనేది అనూహ్యం 'ఏమిటి అరూ నువ్వు మాట్లాడేది?' ఆతృతగా అడిగింది తను.

నిజాన్నే మాట్లాడుతున్నాను పద్మా పుట్టిన నాటినుండి ఈ పెళ్ళి జరిగేవరకూ కష్టం అంటే ఏమిటో ఎలా ఉంటుందో తెలియకుండా ఉన్నాను. పువ్వుల్లో పుట్టి పువ్వులాగే పెరిగాను. . ఎండ కన్నెరగకుండా తల్లి దండ్రుల ఏకైక పుత్రికనై సర్వ సుఖాల్లోనూ పెరిగాను, కాని... కాని పద్మా!

9-1-70 నుండి సీరియల్

" వైతరణి "

"సమత" ద్వారా ప్రగతి పాఠకులను అలరించిన

వాసిరెడ్డి సీతాదేవిగారి

కొత్త నవల

ఇప్పుడు నేను .. అంటూ ఒక్క క్షణం ఆగిపోయింది అరుణ.

'ఇప్పుడు నీకు ఏం జరిగింది వదినా? ఏం జరిగింది?' ఆశ్చర్యంగాను, ఆదుర్దాగానూ ప్రశ్నించింది తను.

ఆ ఎర్రని లైటు కాంతిలో తనవంక దీనంగా చూసింది అరుణ. ఆ అందమైన అమాయకమైన అరుణ కళ్ళల్లో కనిపించింది నీరు కాదు. రక్త బిందువులేమో అన్పించాయా క్షణం.

'ఆహా నిజమైన జీవితాన్ని తెల్సుకుంటున్నాను పద్మా! అయినా ఇప్పుడివన్నీ ఎందుకులే పద్మా! జరిగిపోయిందిగదా. అంటూ సర్దుకుని గంభీరంగా కూర్చున్న అరుణ ముఖం ఎప్పటికీ మరిచిపోలేదు తను.

అరుణ జీవితం ఎందుకిలా అయిపోయింది? ఆమె జీవితం ఇలాగైపోవటానికి తను కూడా ఏమైనా కారణమా? ఏమో.

అరుణ కాన్వెంటు క్లాసునుండి కాలేజీ క్లాసు వరకూ తనతోనే చదివింది. తనంటే ఎంతో ప్రాణం పెట్టేది. ఎటువంటి విషయమైనా తన ముందు దాచేదికాదు. అరుణ మనసు మహా సున్నితమైనది. ఒక్కరోజు టీచరు కేకలేస్తే మూడురోజులు వడిలిపోయినట్లుగ తిరిగేది. అలాటి అరుణ నిజజీవితంలో కష్టాలు ఎదుర్కొంటోందా? ఎదుర్కొని భరించకల్గుతోందా? పెళ్ళికి ముందు అరుణకి ఇప్పటి అరుణకీ చాలా మార్పు. పెళ్ళికి ముందు అరుణ తనకి ఉత్తరం వ్రాసింది.

ప్రియమైన పద్మా

నీకో మంచి వార్త వ్రాస్తున్నాను. ఊహించుకో కనుక్కోలేకపోయావు కదూ! నేను మీ ఇంటికి వస్తున్నాను, ఎలాగో చెప్పకో? తెలీలేదు కదూ? నీకు వదినగ ఆ ఇంటికి రాబోతున్నాను. ఆశ్చర్యంగా ఉంది కదూ? ఉంటుందిలే .... నాన్నారు మొన్న కొంతమంది ఫొటోలు ఇచ్చి చూడమన్నారు, చూశాను. ఎవరు నచ్చారని అడిగారు చూపించాను. ఆ ఫొటో ఎవరిదో గాదు మీ అన్నగారిదని తరువాత తెలిసిందిలే. ఇంతకీ వారు ఇతర దేశాల్లో ఉన్నారు కాబోలు! కొంచెం వారి గుణగణాలు వర్ణించు పద్మా! మూడొంతులు పెళ్ళి అతనితోనే స్థిరపడవచ్చనుకుంటున్నాను.

ఇట్లు,

అరుణ

ఆశ్చర్యంలో మునిగిపోయింది తను. ఏమని వ్రాయగలదు: నిజంగా అరుణ తనకి వదినగ అవ్వబోతుంటే ఎంత ఆనందం. ఒక్క క్షణం మనసంతా ఆనందం వేసుకుపోయి క్రమంగా కరిగిపోయింది. 'అయ్యో! అరుణా! నువ్వుకూడా ఇలాటి కష్టడీలోకి రావాలనుకుంటున్నావా?" మనసు గోలపెట్టింది.

అరుణకు ఆలస్యంచేయకుండా జాబువ్రాసింది.

ప్రియమైన అరుణా

స్నేహితురాలిగా నీకూ నాకూ మధ్య ఏం రహస్యాలంటూ ఉండకూడదనుకుంటూ నీకు నిజం విన్నవిస్తున్నాను. నిజంగా నువ్వు నాకు వదినగ అయ్యి దగ్గర కొస్తానంటే నా కంతకన్నా అదృష్టమేముంటుంది? నేను పెరిగిన వాతావరణం ఎన్నో కట్టుదిట్టాలగో ఉండేదన్న విషయం నీకూ తెలుసు అలాటిచోట అన్నాచెల్లెళ్ళ అనురాగమూ, అలవాటూ తెలుసుకోలేని తెలుపలేని దురదృష్టవంతురాల్ని అతనికీనాకూమధ్య చాలాసంవత్సరాల అనంతరం ఉంది. అన్నిటికీ మించి చిన్నవయసు నుండి హాస్టలు జీవితానికి అలవాటు పడిన నేను. నాకు లాగే అన్నయ్య. మారో అనురాగమూ ఆప్యాయతలూ ఉన్నా అవి బయటకుకనపడనివి మాత్రమే రేపు జనవరికో ఇంగ్లండ్ నుండి తిరిగి వస్తాడు ఇంక అందం విషయంలో మాత్రం మన్మధుడి తమ్ముడనుకో. అన్నిటికీ మించి నువ్వు నా వదినవి అనుకుంటే ఎంత ఆనందంగా ఉందో తెలుసా? వర్ణించలేను.

ఇట్లు,

పద్మజ.

ఇంక పెళ్ళినాడు ఎంత ఆనందంగా ఉంది ఎంత ఉత్సాహంతో ఉరకలు వేసింది, ఫస్టుక్లాసులో పాసయిన నాడు కూడా అంత ఆనందం అనుభవించలేదు. ' ఓ అ రు ణా! అడపడుచుని - నీ కర్త మొగుడ్ని" అంటూ పాట కట్టి మరీ ఏడిపించింది

'పద్మా! ఓ పద్మా! ఏ లోకంలో ఉన్నావు ఏమిటంత తెగని ఆలోచన" ఉలిక్కిపడింది తను

"ఏం లేదు అరుణా! ఏం లేదు" అంది తడుముకుంటూ

"అలాగైతే నీ బాధ ఏమిటో చెప్పు పద్మా నీతో బాధని పంచుకోవటానికి కూడా పనికిరాని దాన్నా?'

"ఎంత మాటన్నావు అరూ! నీకు చెప్పకుండా ఏది దాచాను కనుక" అంటూ తన ప్రేమవ్యవహారం అంతా విశదీకరించింది

ఒక్క నిట్టూర్పు విడిచింది అరుణ 'పాడె గూట్లో ఇరుక్కున్న పురుగులాగా ప్రేమించాను అంటూ కాళ్ళు ముడుచుకూర్చోవటంతో సరిపోతుందా? పద్మా!"

"ఏమిచెయ్యమంటావో చెప్పు అరూ! నాకేమీ తోచటంలేదు. నాన్నగారి సంగతి విన్నావుగా?"

"ఏమీ చెయ్యనవసరం లేదు పద్మా అతనూ నువ్వూ రిజిస్ట్రారాఫీసు కెళ్ళి పెళ్ళిచేసుకోండి. మావగారు ఎలాగూ ఈగుమ్మం తొక్కనియ్యరు. ఇంక పోతే మా నాన్నగారి దగ్గర కెళ్ళండి, ఆ తరువాత నాన్నగారి సాయంతో మీ ఇద్దరూ అమెరికా వెళ్ళిపోండి. నేను కోరాలేకాని నాన్నగారు చెయ్యకుండా ఉండరు. ఈ ఏర్పాటు రహస్యంగా చేయించే పూచీనాది. ఏమంటావ్? అతను నువ్వూ కలిసి ఆలోచించండి' చాలా నెమ్మదిగా చెప్పి సమాధానం కోసం తన ముఖంలోకి చూస్తూండిపోయింది అరుణ.

ఉలిక్కి పడింది తను 'అరుణా! ఏమిటి నువు మాట్లాడేది? నాన్నగారి విషయం తెలిసే మాట్లాడుతున్నావా? నీకు తెలియదు అరూ! నీకు తెలియదు ఆయన తత్వం, కోపం వచ్చిందంటే మేము ఈ లోకంలో ఎక్కడున్నా మమ్మల్ని చంపి మా రక్తం కళ్ళ చూసికాని వదలరు అరుణా!" అంటూ బావురు మంది తను.

అరుణ మాటాడలేదు కిటికీలోంచి బయటకు చూస్తూ ఉండిపోయింది.

ఎందుకో అకస్మాత్తుగా చిన్నక్క పెళ్ళిరోజు జ్ఞాపకం వచ్చింది ఆరోజు ఇల్లంతా పెళ్ళిజనంతో ఎంతో హడావిడిగా ఉంది మేడంతా పందిరంతా లైట్ల వెలుగుతో నిండిపోయింది అక్కగదిలో ఉన్నవాళ్ళంతా భోజనాలకని క్రిందికి వెళ్ళారు. తను పూలు తెచ్చుకుందామని అక్కగది దగ్గర కెళ్ళింది తను ఏవో మాటలు వినిపిస్తున్నాయి. తను గుమ్మందగ్గరే నిలబడిపోయింది ఆ గదిలో లైటులేదు చీకటిగావుంది, భయంగాకూడా ఉంది. మాటలు వింటూ అలాగే నిల్చుంది,

'సుగుణా ఇప్పటికైనా మించిపోయిందిలేదు ఆలోచించుకో ఆలస్యమైతే ప్రమాదం."

'నన్ను క్షమించు చంద్ర, నీ సుగుణ చచ్చిపోయింది. ఇక్కడున్నది ప్రాణంఉండే ప్రేమ, హృదయం ఎండిపోయిన కీలుబొమ్మ మాత్రమే. మనం ఈ ఇంటినుండి తప్పించుకున్నా మా నాన్న కళ్ళనుండిమాత్రం తప్పించుకోలేం. మనం ఎక్కడున్నా తన అప్రతిష్ఠకు కారణమైన నిన్నూ నన్నూ కూడా చంపిగాని తృప్తిపడరు.

నన్ను మన్నించి వెళ్ళిపో చంద్రం, నానుండి దూరంగావెళ్ళిపో. నిజంగా నీ ప్రేమని నిరూపించుకోవాలనుకుంటే వెళ్ళిపో. నీతోవచ్చి నీ జీవితాన్ని బలితీసుకోలేను చంద్రం. నాకు నాన్న సంగతి బాగా తెలుసు. వెళ్ళిపో చంద్రం"

'అంతేనా సుగుణా?' బరువుగా నిట్టూర్పు. ఆ తరువాత బరువైన అడుగుల చప్పుడు. వెంటనే గదిలో లైటు వెలిగింది. లైటు వెలగ్గానే వెంటనే తను గదిలోకి వెళ్ళింది. వెనక మెట్లదగ్గర తలుపు ఉంది. అంటే ఆ మనిషి అక్కడినుండి వెళ్ళిపోయుంటాడు ఆ లేత పసివయసులో ఆ సంభాషణకి అర్థం తెలియలేదు.

'చిన్నక్కా! ఎందుకేడుస్తున్నావు?" అంటూ అమాయకంగా అడిగిందా రోజు.

'ఏం లేదమ్మా! పెళ్ళయి మిమ్మల్నందరినీ విడిచిపెట్టి వెళ్ళిపోతున్నాను గదూ? అందుకని" అంటూ తలత్రిప్పి కళ్ళుతుడుచుకుంది. ఎందుకో చిన్నక్క జవాబు రుచించలేదు పట్టుపరికిణీ దులుపుకుంటూ వచ్చేసింది"

దాని కర్థం ఇప్పుడు తెలిసింది. తలపుకొచ్చినపుడు చిన్నక్కపట్ల హృదయం జాలితో నిండిపోతుంది.

అరుణ ఇంకా బయటకు చూస్తూనేఉంది, ఇద్దరి మధ్యా గంట గడిచిపోయింది. "పోయి పడుకుంటాను పద్మా! ఆలోచించుకో, నాకు చేతనైన సహకారం, ప్రోత్సాహం తప్పక ఉంటాయి." అంటూ లేచింది. ఆ రోజు తన హృదయం అరుణపట్ల గౌరవంతోనూ ప్రేమతోనూ నిండిపోయింది.

అరుణా నీలాటి వదిన్ని పొందటం నా అదృష్టం కదూ'! కళ్ళనిండా నీళ్ళునింపుకుని ఆనందంగా అరుణని కౌగలించుకుంది.

"లేదుపదా నీ లాటిస్నేహితురాల్ని పొందటం

(మిగతా 44 వ పేజీలో)

# చేదు నిజం

(15 వ పేజీ తరువాయి)

నా అదృష్టం" అంటూ లేచినిలబడింది అరుణ తనూ గుమ్మందాకా వెళ్ళి సాగనంపింది కామన్ హాలులైటు ఇంకా వెలుగుతూనే ఉంది అంటే అన్నయ్యా నాన్నగారూ ఇంకా మాట్లాడు కుంటూనే ఉన్నారన్నమాట. తలుపులు మూసి మంచం మీద కొరిగింది ఆలోచిస్తూంటే అరుణ సలహాయే బాగున్నట్టనిపించింది. మళ్ళా నాన్నని తల్చుకుంటే గుండె లెగిరెగిరి పడుతున్నాయి. "భగవాన్ నన్ను రక్షించు" అనుకుంటూ నిద్రలోకి జారిపోయింది.

పరిమళక్కయ్యాని, సుగుణక్కయ్యానీ ఈ శలవుల్లో చూడడం పడలేదు. శలవులన్నీ మూగగ బాధగ గడిచిపోయాయి. యూనివర్శిటీకి బయలుదేరింది. అంతకు ముందురోజు అమ్మకి, నాన్నకి కనపడటానికి వెళ్ళింది. ఆయన ఏదో ఫైలు చూసు కుంటున్నారు.

"వెళ్తున్నాను నాన్నగారూ!"

"మంచిది జాగ్రత్తగా పూర్తిచేసుకుని రా నీ పెళ్ళి స్థిరపడిందని మాత్రం మర్చిపోకు"

'ఊ' భయంగా మూలుగుతూ బయటకొచ్చింది తను. మనసంతా వేదనతో ఉంది. పెళ్ళట-పెళ్ళి. తన ఇష్టా ఇష్టాలేమీ లేవు వాళ్ళు నిర్ణయించటం తను మౌనంగా తలవంచటం, జంతువుల పద్ధతికన్నా హీన జంతువులే నయం. తన కిష్టమైన జంతువును మాత్రమే దగ్గరకు రావటానికి వప్పు కుంటుంది. వాటికి కుటుంబ వ్యవస్థలు, ఇలాటి పిచమైన సంస్కారాలు లేనేలేవు. కూతురి కష్టసుఖాలాలోచించని తండ్రీ తండ్రేనా? వీళ్ళ పరువు ప్రతిష్టలు మంటగలిసి నట్టుంటాయి. ఆనందమూ అనురాగమూ లేని జీవితానికి పరువు ప్రతిష్టలు బలాన్నిస్తాయి కాబోలు. ఆలోచనల్లో కుతకుత లాడింది.

చివరికి అరుణ సలహానే ఉచితంగా ఉంది, అదే వ్రాసింది అరుణకు.

"ప్రియమైన అరుణా!"

నువ్వు సూచించిన మార్గాన్నే నడవాలనుకుంటున్నాను. అదే విషయం గోపాల్‌ని కదిపితే తన అభ్యంతరం ఏమీ చెప్పలేదు. ఈ సంవత్సరాంతానికి అన్ని చిక్కులూ విడిపోతాయనుకుంటున్నాను. వేరే విశేషాలేం లేవు. ఈ ఉత్తరం చదివిన వెంటనే చింపేయి. నాన్నగారు అవులిస్తే ప్రేవులు లెక్కగట్టగల మనిషి, ఇంక ఉంటాను.

పద్మజ.

ఇలా అరుణకి ఉత్తరం వ్రాసినాక గోపాల్‌తో స్నేహాన్ని ఏమీతగించుకోలేదు. ప్రేమించుకోవటం మాననూలేదు. యధాప్రకారం ఇద్దరూ కలుసుకునేవారు.


ఆరోజు - ఆ రోజు ఎంత ఆనందకరమైన రోజు, తన పుట్టినరోజు పార్టీ కివచ్చాడు గోపాల్. ఎంత అందంగా చూశాడు అతను తన చేతివ్రేలికి ఆకుపచ్చరాయి పొదిగిన ఉంగరం తొడుగుతుంటే ఎంతటి అనుభూతి పొందిందో ఎలా తెల్పగలదు. ఉంగరం తొడిగి, తనచేతిని ముద్దుపెట్టుకుంటున్న క్షణాన ఏదో లోకాల్లో ఉన్నట్టుగ పరవశత్వం చెందిందానాడు.

గులాబీరంగు బెనారస్ పట్టుచీర దానిమీద ఆకు పచ్చ పట్టుబ్లౌజు తొడుక్కుని తలనిండా గులాబీలతో అతనికి టీ అందిస్తుంటే చేతులు ఎందుకలా వణికాయో తల్చుకుంటే మనసంతా బరువుగ ఉంటుందిప్పటికీ.

"అచ్చు గులాబీ బాలలాగున్నావు పద్మా!" అంటూ తన కళ్ళలోకి చూసిన ఆ చూపును ఎలా మర్చిపోగలదు.

ఫ్రెండ్సంతా వెళ్ళిపోయాక మరి నేకూడా వెళ్ళేదా పద్మా! అంటూ లేచాడు గోపాల్

'వెళ్ళమని ఎలా చెప్పను గోపాల్!"



"అప్పారావూ... నేనీ వాక్యం పూర్తి చేసిన క్షణంలో నువ్ వచ్చి అబద్ధం చెప్ప గలిగితే పదిరూపాయలు యిస్తాను".

"అదేమిటయ్యా కుటుంబరావూ..." ఇరవై యిస్తానని పదిహేనుకు దిగావు ఇంతలో."

"మరి మరి...నాకేమీ ఇయ్యవూ?"

"ఏకా?' ఆశ్చర్యపోయింది తను.

"ఊ" అంటూ చెంపమీద వ్రేలుపెట్టి చూపి నప్పుడు ఎంత సిగ్గుపడిపోయిందో.

ఎంతో బ్రతిమాలించుకునికాని అతని కోరికే తీర్చలేదు.

"మరి నాకో?" కళ్లద్దించుకుని అప్రయత్నంగానే అడిగింది. అతను నవ్వాడు. ఆ నవ్వులో కోటి దీపాలవెలుగుచూసింది. ఆ వెలుగంతా తన బుగ్గల్లో నింపాడు, ఆరోజు ఎంతో బాధగ విడిపోయారు తమిద్దరూ.

ఈ పరీక్షలైపోతే ఇంకేఅడ్డూ ఉండదు, పెళ్ళి చేసుకోవటం భలే పూలరంగా అంటూ అమెరికా చెక్కేయటం, అప్పుడు నాన్నకాదు నాన్న తాత వచ్చినా అందేదిలేదు అనుకుంటూ హాయిగా తీయటి తలపులతో నిద్రలో కొరిగిందారోజు.

ఆ మరురోజు ఆదివారం, పిక్నిక్‌పార్టీవుంది. పిక్చర్ ప్రోగ్రామ్‌వుంది ఎంతో హాయిగా ఆనందంగా గడిపిందారోజు. కనీసం పుస్తకం తెరవలేదు. తెల్లవారింది నిన్న తిరిగిన తిరుగుడికి ఇంకా అలసట తీరలేదు. పడక మంచంమీద నుండి లేవనేలేదు. రూంమేటు ప్రభావతి వచ్చి కంగారుగా 'పద్మా! పద్మా ఈ వార్త విన్నావా?" అంటున్న ప్రభావతి మాటలకి కంగారుపడుతూ లేచింది.

"ఏ వార్త ప్రభా? ఏమయ్యింది."

'అదే పద్మా! గోపాల్‌గారికి ఏక్సిడెండయ్యిందట, చాలా ప్రమాదంగా ఉందిట"

"ఎవరు చెప్పారు?"

"మన వార్డెన్‌కి ఎవరో చెప్పారు ఆవిడ కంగారుగా వెళ్ళిపోయారు" ఎందుకో కాళ్ళూ చేతులూ చల్లబడుతుండగా అలా రెండునిముషాలు నిలబడిపోయింది. ఉన్నపట్టున గోపాల్ ముందు వాలాలనిపించింది. ముఖం కడుక్కుని బయల్దేరదామని హడావిడిగా బయటకొచ్చింది.

"పాపం ఏమిటో కలవరిస్తూ చనిపోయాట్ట"

పిడుగుల్లా పడ్డాయి చెవుల్లో. బాత్‌రూమ్‌లోకి పోయి కూలబడిపోయింది. వెక్కి-వెక్కి ఏడ్చింది. ఎంతసేపు ఏడ్చిందో తెలీదు. తనని ఓదార్చేవాళ్ళే లేరు. ఎందుకంటారు - తననిచూసి చెవులు కొరుక్కునేవాళ్ళే కాని

కనీసం వెళ్ళి గోపాల్‌శవాన్ని చూడాలనిపించలేదు. ఎందుకు అసలు గోపాలు లేనికాడికి ఆ శవాన్ని తను చూడటందేనికి వెక్కి-వెక్కి ఏడ్చింది.

క్లాసుల కెళ్ళాలనిపించలేదు. వెళ్తే ఒకబాధ. వెళ్ళకపోతే ఒకబాధ. ఎటుచూసినా గోపాల్ కదలికలే భ్రమకల్గించేవి. మందకొడిగ వెళ్ళటం రావటం రాత్రుళ్ళు పుస్తకం ముందేసు క్కూర్చోవటం ప్రభ గ్రహించినా ఏమీ మాట్లాడలేక ఊరుకొనేది. కాని ఓరోజు పుస్తకం తల్లక్రిందులుగ పెట్టి కూర్చుంటే!

పద్మా: నీబాధ నే చూడలేకుండా ఉన్నాను. నీ బాధ నాకు తెలియందికాదు, చెప్పకూడదనుకుంటూనే చెప్తున్నాను. చూడు పరీక్షలు ఇంకా నెలరోజులే ఉన్నాయి. నువ్వుచూస్తుంటే ఇలా వున్నావు. పోయినవాళ్ళలో మనమూ పోలేము పద్మా! లేచి ముఖంకడుక్కొని కూర్చో అంటూ ఓదార్చుతూ పుస్తకం సరిగ్గాపెట్టి తనూకూర్చుంది.

ఆ రోజునుండీ ఓపిగ్గా ఎలాగో మనసు నిలకడ చేసుకుని చదవటం మొదలెట్టింది, బాధగ బరువుగ గోపాల్ మరణవార్త అరుణకి వ్రాసింది.

"నాకు దేవుడే అన్యాయంచేశాడు అరుణా" అంటూ.

సంతాపాన్ని తెలియజేస్తూ మనసు దిట్టపర్చుకోమంటూ వ్రాసింది అరుణ. అది మొదలు రెండు రోజులకోసారి ధైర్యంచెపుతూ వ్రాసేది.

ఎలాగో పరీక్షలవనియ్యాని బయటపడేసరికి లంఖణాలు పడ్డదానిలా, గాలికి పడిపోయేట్టు తయారయ్యింది. ఇంటికివెళ్ళగానే నాన్న ముందు పల్కరించాడు. "ఏమిటి పద్మా అంతలో చిక్కిపోయావ్? అన్నట్టు పరీక్షఎలా వ్రాశావు?"

"ఏదో వ్రాశాను. ఈమధ్య కొంచెం ఆరోగ్యం బావుండటంలేదు అంటూనే లోపలికెళ్ళిపోయింది.

"సరే అయితే వెళ్ళి కంప్లీట్ రెస్టుతీసుకో" అంటూ తనవంక ఆప్యాయంగా చూస్తుంటే ఎందుకో కోపం అసహ్యం పొంగుకొచ్చింది. కళ్ళల్లో నీళ్ళు పొర్లుకొస్తుంటే "నాకిదే తక్కువయ్యింది' లోపల లోపలే గొణుక్కుంటూ వెళ్ళిపోయింది.

నాన్నగారి ఆజ్ఞమేరకు లేడీ డాక్టరు వచ్చి ఆరోగ్యం చూస్తూనేవుంది.

"బలహీనంగావుంది" అంటూ 'బి' కాంప్లెక్సు టానిక్కు వ్రాసి వాడమంటూనేవుంది.

ఓరోజు నాన్నగారే అన్నారు" పద్మా! అతను నిన్ను చూడటానికి రేపు శుక్రవారంనాడు వస్తున్నాడు రెడీగావుండు" అంటూ తన సమాధానం కోసం ఎదురుచూడకుండానే గుమ్మందాటిపోయారు.

"ఆ క్షణంలో అసహాయతంతా క్రమ్ముకురాగా దీనంగా చూస్తూ ఉండిపోయింది. గోపాల్ లేనప్పుడు తనకి ఎవరైనా ఒకటే. మనసంతా కొన్నివందలటన్నుల బరువుతో పిచ్చుపోతోంది. గదిలోకి పోయి మంచంమీద వాలిపోయింది; అరుణవచ్చింది.

తను లేచి కూర్చుని అరుణముఖంలోకి ప్రశ్నార్థకంగా చూసింది. గొంతులోంచి మాటలుకూడా తక్కువయ్యాయి; రెండు నిమిషాల తరువాత అరుణే అంది. "శుక్రవారం అంటే ఎల్లుండే పద్మా! ఏ ఏ నగలు పెట్టుకుంటావో, ఏ బట్టలు కట్టుకుంటావో అన్నీ తీయించి ఉంచమన్నారు అత్తయ్యగారు" అంటూ తనముఖంలోకి గంభీరంగా చూస్తూ కూర్చుంది.

"నాకేం తెలీదు అరుణా! ఏదో ఒకటితీయించు అంటూనే తలగడలో తలదూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది.

తెల్లబోయింది అరుణ.

పద్మా! అయిపోయిన దానికోసం విచారిస్తే లాభంలేదు, భగవంతుడే అన్యాయం చేస్తున్నప్పుడు నువ్వు నేనూ చెయ్యగలిగిందేమీ లేదు. ఏదే పదే దుఃఖపడి ప్రయోజనం లేదు" అంటున్న అరుణ కళ్ళలో నీళ్ళు చిప్పిల్లాయి.

తెల్లని జరీపూల పట్టు చీర, దానిమీదకు ముదురు ఆకుపచ్చని పట్టు బ్లౌజు, రవ్వల జూకాలు రవ్వల నెక్లెసు పచ్చలు పొదిగిన గాజులు, అన్నీ అరుణ సెలక్షనుమీద చిరాకు పడుతూనే తొడుక్కుంది.

అనుకున్న టైముకు అతను వచ్చాడు. ఇద్దరినీ ఒకరి కొకర్ని పరిచయం చేసి వెళ్ళిపోయారు నాన్న. అతను చాలా హుందాగాను. గౌరవంగాను మాట్లాడాడు, అతనిమీద పాశ్చాత్య ప్రభావం కొంచెం ఎక్కువగానే ఉన్నట్లు మాట్లాడాడు. ఏవేవో కబుర్లు చెప్పి గంటన్నరకిగాని వదలలేదు.

'హమ్మయ్య' అనుకుంది తను.


అతను వెళ్ళేప్పుడు; తన సమ్మతిని కూడా తెలియచర్చి మరీ వెళ్ళిపోయాడు. తన మనసులో ఎటువంటి భావమూ కల్గలేదు. కనీసం తృప్తిగ కూడా అన్పించలేదు; ఎందుకు కన్పించుతుంది?

# ఆసక్తిగొలిపే అద్భుతాలు

## కృతజ్ఞతంటే యిలా వుండాలి!

వేసవికాలం పొడుగునా గొల్లభామలు, చిమ్మటలు, మిడతలు మొదలైనవాటిని కోట్ల సంఖ్యలో పిచ్చుకలు తిని, పంటలకు నష్టం కలుగకుండా చేస్తాయి. మానవజాతికి పిచ్చుక ఎంతటి మిత్రమో దీన్నిబట్టి తెలుస్తుంది.

సోవియట్ యూనియన్‌లోని కకేషస్ ప్రాంతంలో వున్న సుఖామి బొటానికల్



గార్డెన్‌లో పిచ్చుకల పట్ల మానవుల కృతజ్ఞత తెలుపుకునేందుకుగాను ఒక స్మారకమందిరం నిర్మించబడింది. కృతజ్ఞత అంటే ఇలా వుండాలి. నిస్వార్థ కృతజ్ఞత!

## నవ్వు నాలుగందాల చేటుగాదు!

నవ్వు నాలుగందాల చేటని మనవాళ్ళంటూ వుంటారు; కాని అది పొరపాటు అభిప్రాయమని శాస్త్రజ్ఞులు అంటున్నారు. నవ్వినందువల్ల పొట్టలోని, రొమ్ములోని కండరాలకు పుష్టిచేకూరుతుంది. శరీరానికి నవ్వు ఆరోగ్యకరమైన వ్యాయామం.

నవ్వు మనిషి ఆయుర్దాయాన్ని పొడిగిస్తుందనికూడా శాస్త్రజ్ఞులు విశ్వసిస్తున్నారు.

## అపురూపవృక్షం 'గింక్‌గో'


యురాసిక్ యుగంనుండి కొన్ని లక్షల సంవత్సరాలక్రితమే అదృశ్యమై పోయిందన్న 'గింక్‌గో బిలోబా' అనే వృక్షజాతికి చెందిన అయిదు వృక్షాలను. యిటీవల సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ రాష్ట్రానికి చెందిన కామెనెట్స్ - పొడోల్స్కి అనే పట్నంలో వృక్షశాస్త్రజ్ఞులు కనుగొన్నారు. బహుశా వాటికి ఉక్రెయిన్ రాష్ట్ర వాతావరణం



సరిపడి వుండేట్లు అందుచే అవి అక్కడ పొడుపడిపోవాలని నిర్ణయించుకొని వుండొచ్చు! 40 మీటర్ల పొడుగున్న ఆ వృక్షాన్ని మొంచి తీరిగా చూడ్డానికే అందాన్ని, హుందాతనాన్ని సమకూర్చేవిగా ఉన్నాయి. వాటి కొమ్మలు, రెమ్మలు త్రిభుజాకారంతో వుంటాయి. ఈ వృక్షసంతతిని కాపాడాలనీ, పెంపొందించాలనీ బొటానికల్ గార్డెన్సు సిబ్బంది కృషి చేస్తున్నారు.

## కళ్ళుచెప్పే ఏండ్లవివరం

మనిషి వయస్సును నిర్ధారించటం ఏమంత కష్టమైనపనికాదు. ఏ వైద్య నిపుణుడైనా దాన్ని సులభంగా చెయ్యగలడు, 'జంతువులు, పక్షుల విషయం అలాకాదు. వాటి



వయస్సు నిర్ణయించటం అంతసులభమైన పనికాదు.

జంతువుల కళ్ళేమిటి. పక్షులకళ్ళేమిటి మిల మిలా మెరిసిపోతూంటాయి. జంతువుల, శరీరాలు పెరుగుదల ఆగిపోయాకకూడా వాటి కళ్ళలోని కటకాలు పెరుగుతూనే వుంటాయట. కనుగ్రుడ్ల కటకాలను పరీక్షించి వాటివయస్సును నిర్ధారణ చెయ్యటం సాధ్యమనీ, యీ పద్ధతి పక్షులవల్ల యింకా జంతువుల. పక్షుల ఆయుర్దాయాలనుగురించి వున్న కట్టుకథల్లో వున్న గుట్టుయేమిటో తేలిపోతుందని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

సమర్పణ : "రాజేష్"

ఇలా ఎంతమందితో మాట్లాడలేదు గనుక. మనసులో ప్రశ్నలు తాలూకు జవాబులు కూడా వాటంతటవే వస్తున్నాయి.

అరుణ వచ్చింది గదిలోకి పద్మా నీకు నచ్చినట్టేనా? అంటూ.

నాకు నచ్చటమంటూ ఒకటుంటేగదా?' అంటూ కుర్చీలో చేరబడింది. ఆ రోజే పెళ్ళికి ముహూర్తం నిర్ణయమయ్యింది. ఐదేసి రోజులో పెళ్ళి మనసంతా గందరగోళంగా ఉంది చికాకు అనిపిస్తుంది గాని యింట్లో ఉండాలనిపించలేదు

ఇంటికి రంగులు వేస్తున్నారు. తోటంతా బాగు చేయిస్తున్నారు. పెద్ద పెట్టున పెళ్ళి సన్నాహాలు సాగుతున్నాయి ఇదే చివరి పెళ్ళిగనుక పెద్ద ఆర్భాటంగా చెయ్యాలని నాన్న సంకల్పం.

మనసంతా ఏమిటో తెలియనంతగ బాధ. ఎటు చూసినా చీకటి బరువుగా ఉంది వాతావరణం. పెళ్ళితోటలో మల్లెపొదల దగ్గర కూర్చుంది ఆరోజు.

ఎక్కడికెళ్ళిందో చూసింది అరుణ వాడా వచ్చిం దిక్కడికి' ఏకాంతం వాడు ఇష్టం నా ఎట్టా' ఆమె కొంటెగా చూసింది.

అరుణా ఎందుకలా వేదిస్తావ్? అన్నీ తెలిసికూడా నన్నిలా బాధపెట్టడం నీకు న్యాయం కాదు అరుణా ఎందుకో నాకు నాకే విరక్తిగా ఉంది నన్ను చూస్తుంటే ఒక్కొక్కడు నాన్నగారికి కోపంగా ఉండటం ఉంటుంది. నాకో చిన్న సహాయం చెయ్యగలవా అరుణా? ఏమిటది? చెప్పు'

చేస్తానంటే చెప్తాను. చెయ్యనంటే ముందే కాదనేమూనా'

నాకు కొంచెం విషం కావాలి అరుణా'

అరుణ ముఖం చిన్నబడిపోయింది ఏం మాటలు పద్మా ఆత్మహత్య మహాపాతకం అని తెలిసి కూడా అడుగుతావా? పిచ్చి మాకుందా నా జీవితంలో పూర్తిగా ఇప్పటికే నాతో తేవా కలిసివచ్చటంలేదా? నేనెందుకు బ్రతుకుతున్నా నని అనుకున్నావు పద్మా

ఆ క్షణం ఏమీ మాట్లాడలేదు అరుణ. జీవితాన్ని అన్యాయంతో అంత హీనంగా గడపుతున్న దన్నమాట

అంటూ మనసివితాలు వాయుకూడంలో ఉన్నాయి పద్మా. నన్నే ఇటువంటి పాపపనాన్ని ఈ జన్మలో ఈ విధంగా అనుభవిస్తున్నాను. నీతో విషయంలో నిజాన్ని చెప్పాలని ప్రయత్నించి నాకా చెప్పలేక పోయాను అయ్యాను. అది చెప్పి నా పాప ఫలాన్ని కొంత తగ్గించుకుందామనుకున్నాను, అది చెప్పలేక పోతున్నాను. అనుక్షణం నన్ను దంపతుకోత కోస్తున్నదా విజం ఏంచెయ్యమనేను

ఏమిటి అరుణా నువ్వు మాట్లాడుతున్నది? నాకేం అర్థంకావటంలేదు చెప్పు ఇప్పుడు నా హృదయం బండబారిపోయింది ఎలాటి విషయం వినటానికైనా సిద్ధంగా ఉంది".

చెప్తానుగాని నువ్వు నాకోమాట యివ్వు పద్మా'

"ఏమిటది?'

'ఈ విషయం విని నువ్వు నీలాటి అఘాయిత్యానికి పూనుకోనని మాట ఇవ్వు'.

'అలాగే

మల్లెమొగ్గ చేత్తో పట్టుకుని ఆకాశంలోకి చూస్తూ చెప్పింది అరుణ.

ఓ రోజు కామన్ హాలులో పన్నెండుగంటల వరకు లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. అనుమానం వచ్చి నెమ్మదిగా కిటికీదగ్గర నిలబడ్డాను పనివాళ్ళందరూ ఎక్కడివాళ్ళక్కడ వెళ్ళిపోయినట్టున్నారు. మీ అన్నగారి గొంతు వినిపించటంతో చెవులు గోడకు ఆనించి ఉంచాను'

అతడు చనిపోయినట్టు టెలిఫోన్‌లో చెప్పారు కారు అవీ అన్నీ పోలీస్ కస్టడీలో ఉన్నాయి. పెళ్ళి ఇవ్వవలసిన మామూళ్ళు ఇచ్చి త్వరగా విడిపించాలి కేసు కొట్టేయించాలి. అప్పటికిగాని పని సవ్యంగా జరిగినట్టుకాదు అంటున్నారు

'మరి పద్మ విషయంలో కూడా కొంచెం జాగ్రత్త అవసరమేమో, వాడు చచ్చాడు గదా అని ఏదేనా అఘాయిత్యం చేస్తే కష్టం' ఇది మావగారి గొంతు అదేం చేస్తుంది నాన్నా అంత మందిలో అందునా ఎక్సిడెంటు కాగ వచ్చినట్టు కన్పిస్తుంటే వాడికోసం చస్తుందా ఏమిటి?

ఇంత చెప్పవలసినా వాడితో మామూలుగా తిరుగుతుండబట్టేగా ఇలా చెయ్యాల్సి వచ్చింది నిట్టూర్పు గొంతులో మామగారు.

అయిపోయిందిగా నాన్నా ఇంక మూడు నెల్లు ఆదే మర్చిపోతుంది' నా తల గిర్రున తిరుగుతున్నట్టనిపించింది. ఉన్నపాటున వచ్చి గదిలో పడ్డాను. అల వణికిపోతోంది ఏదో తెలియని భయం ఆవహించుకుంటుండగ గట్టిగ కళ్ళు మూసుకుని భయంగా పడుకున్నాను ఆ రాత్రి.

నీకు జాబు వ్రాద్దామనుకున్నాను కాని ఏమని వ్రాయను. నా భర్త నీ తండ్రి ఇద్దరూ కలిసి నీ ప్రియుణ్ణి హత్య చేయించారని వ్రాయనా? చెప్పి తీరాలని చెప్పకూడదనుకుంటూనే చెప్పకుండ ఉండలేకపోయాను పద్మా అరుణ గొంతు బొంగురుపోయింది. నీమీద మొదటినుండి నిఘా వేయించి ఉంచారని నాకు ఆరోజే తెలిసింది.

ఇంక చెప్పలేదురా పద్మే ఓపికకూడా లేదు. కళ్ళల్లో నీరుకూడా ఇంకిపోయింది. మెదడంతా మొద్దుబారి పోయింది ఆ మర్నాటికల్లా విపరీతమైన జ్వరం ముంచుకొచ్చింది అరుణ కంగారు పడిపోయింది అంత జ్వరంలోనూ తనతో ఒట్టు వేయించుకుంది. ఈ విషయం వెల్లడి కాకుండా మర్చిపోవాలని

వారంరోజుల్లో శక్తిఅంతా పీల్చుకుని వదిలింది జ్వరం, మందులు ఆహారంగా మింగి పెళ్ళినాటికి మనిషి నిలబడటానికి కోలుకుంది, అరుణ కోరిక మీదే అన్నీ చేసింది. తనలో ఆలోచించే శక్తి పోయింది. ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్టామెతకొచ్చింది.

పెళ్ళిరాత్రి రానేవచ్చింది. ప్రొద్దుటనుండి ఉపవాసం, అంతా ద్రవ పదార్థ సేకరణే.

అంతా యాంత్రికంగా చేస్తోంది ప్రతిక్షణం అరుణ తన ప్రక్కనే ఉండి అన్నీ చూసేది ఒకప్రక్క బాజా భజంత్రీల మోతలు గుండెలమీద మ్రోగుతుంటే అడుగులు తడబడుతుంటే పెళ్ళి పీటలదాకా వచ్చి దిగబెట్టింది అరుణ.

"పాపం ఈ రోజువరకు జ్వరంతోనే ఉంది. పైగా ఉపవాసం బాగా నీరసించిపోయింది. విసిగించక త్వరగ కానీండి పంతులుగారూ" అంది అరుణ.

మూడు నాలుగు సార్లు నిలబడేటప్పటికి ఉన్న ఓపికకూడా పోయింది. కడుపు ఖాళీగా ఉండి తిప్పుతున్నట్టుంది తల తిరుగుతోంది.

మధుపర్కం చీర మార్చుకోవటానికి వెళ్ళినపుడు అరుణని బ్రతిమాలింది 'అరుణా కళ్ళు తిరుగుతున్నాయి ఫెయింటయిపోతానేమో అని భయంగా ఉంది, త్వరగా కానియ్యమని చెప్పు అరుణా నిలబడలేకున్నాను.

అదే విషయం అరుణ మళ్ళా పురోహితుడికి చెప్పింది 'అలాగేనమ్మా తిరిగి అది మళ్ళఅదే సమాధానం.

డాండు మోత తన గుండెల్లోనే కొడుతున్నట్టనిపించింది బాగా వాయించండయ్యా' పురోహితుడు అరుస్తున్నాడు అంత మోతలోను, అంత సందడిలోనూ రాజారావు మూడు ముళ్ళూ వేసి తన జీవితాన్ని బంధించివేశాడు. ఆ క్షణంలో తనను నీరసమంతా చుట్టేసింది. తలంబ్రాలు పొయ్యమని పురోహితుడు ఏదో చెప్తున్నాడు. యాంత్రికంగా చేస్తోందన్నమాటే గాని ఏమి చేస్తోందో తనకే తెలియటంలేదు.

రెండుసార్లు అతని తలమీద పోసిందేమో, మూడో దోసిలి ఎత్తిందేమో పోయటానికి. ఆ తరువాత ఏం జరిగిందో తెలీలేదు తెలివి వచ్చేటప్పటికి మంచంమీదుంది తను. ఎదురుగా అమ్మా నాన్న, అన్నయ్య అక్కయ్యలు, అరుణ రాజారావు అందరూ ఉన్నారు.

ఏమిటీ నేను నిజంగానే ఫెయింటయ్యానా అనుకున్నది తనలోనే

'అన్నంతపని చేశావు పద్మా నీరసంతల్ల అలా అయ్యిందన్నారులే కంగారుపడక పడుకో' అంది నవ్వుతూ అరుణ.

తను లేవబోతుంది. ఎవ్వరూ లేవనియ్యలేదు. అందరూ బయటకి వెళ్ళిపోయారు ఒక్క అరుణ తప్ప.

అసలు ఏంజరిగింది అరుణా నాకేం తెలియటంలేదు?'

ఏం జరిగిందా?' నవ్వింది అరుణ.

ఊ"

నువ్వు మూడో దోసిలి తలంబ్రాలు పోద్దామని ఎత్తావనుకుంటాను అంతే అతని వళ్ళోకి తూలి పడ్డావు"

అంత మందిలోనూ అలా జరిగిందా? సిగ్గుపడింది తను

'పాపం అతను కంగారుపడి నీ తలమీద పోద్దామని పట్టి ఉంచుకున్న తలంబ్రాలు అలాగే వదలి నిన్ను వెనక్కి లేపి పట్టుకున్నాడు. పెళ్ళి పందిరంతా కంగారుపడిపోయిందనుకో, నేనెక్కడా చూడలేదయ్యా ఇలా పెళ్ళిపీటలమీద ఫెయింటయిన వాళ్ళని.

నే ముందు చెప్పానుగా అరుణా "

చెప్పావనుకో నేనూ అదే చెప్పాను గాక్తరు

గారికి ఆయన పెళ్ళికే కదా వచ్చింది. అమెన ఒకటే నవ్వు: పాపం జ్వరంతోన పిల పెళ్ళి పేరుతో ఫెయింటయ్యేట్టు చేశారు గదా అంటూను. బాగా నీరసంవల్లే అనికూడా చెప్పారు.

పాపం పెళ్ళికొడుకు తెగ కంగారు పడిపోతున్నాడు. పాపం తలంబ్రాలు పోస్తూ మధ్యలోనే ఆపేసేవు బాగా నిరాశపడిపోయి ఉంటాడు. కొంచెం సేపు దర్శనభాగ్యం గల్పించు" అంటూ వెళ్ళిపోయింది.

కొంచెం సేపటికి రాజారావు వచ్చాడు: "ఎలా ఉంది పద్మా! కంగారు పడిపోయే ననుకో, ఎంతో చనువుగ ఉత్సాహంగా వచ్చి ఎదురుగ కూర్చుంటే తనేమనగలదు.

"బాగానే ఉంది" పొడిగా నవ్వుతూ తలవంచుకుని సమాధానం చెప్పింది. తనవంకే చూస్తూ. జరిగిన విషయాలు చెప్తుంటే సిగ్గనిపించింది. కొంచెంసేపు ఆ మాటా ఈ మాటా అడిగి "రెస్టు తీసుకో పద్మా!" అంటూ వెళ్ళిపోయాడు.

ఆ తరువాత ఒక్క క్షణం కూడా ఆ యింట్లో ఉండాలనిపించలేదు; ఏదో తెలియని విసుగు, బాధ ఎప్పుడు ఈ ఇంటి నుండి బయటపడాలా అన్నదే ఆలోచన. ఆలోచనల బరువుతో కళ్ళు మూతలుపడుతున్నాయి. రాజారావుతో కారెక్కుతుంటే ఏదో వలయంలోంచి బయటపడుతున్నట్టనిపించింది. అందులో ఇరుక్కుపోయి దీనంగా చూస్తున్న అరుణ తలపుకు వచ్చి మనసు ఖేదపడింది. అన్నయ్య, నాన్నల వంక కన్నెత్తి చూడాలనిపించలేదు.

కన్నకూతురి కష్టం, సుఖం, ముద్దూ, ముచ్చటా చూడలేని తండ్రి అంతేనా? కేవలం తన పరువనే స్వార్థంలోపడి మనిషిని అందునా తను ప్రేమించిన వాడిని దారుణంగా హత్యచేయించిన వాడు మానవుడెలా అవుతాడు. ఈ పరువు ప్రతిష్టలు ఇలా నిలబడటానికి ఇంకా ఎన్ని దుర్ఘటనలు దుర్మార్గాలు జరిగిపోయాయోకదా! అనుకుంటుండగానే గోపాల్ గుర్తుకువచ్చాడు.

"అయ్యో గోపాల్! నన్ను ప్రేమించిన నేరానికి నీ జీవితాన్నే బలిచేసుకున్నావు" మనసునిండా దుఃఖం పేరుకుపోయింది.

అత్తలేని అత్తవారింటికి తరలి వచ్చేసింది. జీవితం మలుపుతిరిగి రాజారావుతో జీవితసారథ్యం చెయ్యవలసివచ్చింది.

తన ప్రేమ ఎలాటిదైనా రాజారావుకు తనమీద ఎనలేని ప్రేమ, గౌరవాలున్నాయి. ఏమి ఉన్నా లేకపోయినా మొరటుతనం మహా బాగావుంది. అందం, చదువు, ధనం, అహంకారం వీటన్నితో పాటు మధుపాన ప్రియుడు. ఎన్నోసార్లు అతి బలవంతంగా మొరటుగా మంచంమీద త్రోసి నోట్లో పోసేవాడు. ఆ మొరటుతనం చూస్తే అసహ్యం పుట్టుకొస్తుంది.

కాలం గిర్రున తిరిగింది. తనకి రమేష్, సురేష్ ఇద్దరు కొడుకులు. ఇంత జరిగినా వాళ్ళు తనపాలు త్రాగటానికి వీల్లేదు, ఆయాపెంచాలి. తన పాలు ఇస్తుంటే మహా చిరాకు పడిపోతాడు. అలా ఎన్నోసార్లు పాలు యివ్వబోతే అడ్డగించాడు. ఆ చిన్నారి పసికందుల్ని తల్చుకుంటే పాలు తెలియకుండా వాటంతటవే కారిపోయేవి చాటుగా మాటుగా పిల్లలకి పాలు కుడిపి వచ్చేది. తను పిల్లల తల్లిగ గృహిణిగా ఉండటానికి వీల్లేదు. స్టైలుగా ఎప్పటిలా క్లబ్‌కెళ్ళాలి. భర్తవెంట పిక్‌నిక్, షికార్ సరదా చెయ్యాలి; ఇదేం న్యాయం? అది సొసైటీలో సోఫెస్టికేటెడ్ లేడీస్ చెయ్యవలసిన పని అంటాడు రాజారావు.

పిల్లలకి మూడేళ్ళు నిండుతున్నాయంటే కాన్వెంటు హాస్టలు అర్థంలేని జీవితాలు అనిపిస్తుందప్పుడు. తన పిల్లల్ని కని, పెంచి సాకే బాధ్యత లేదా తనకి. అంత హీనస్థితిలో లేదు తను. అంత పసివయసులో వాళ్ళనలా హాస్టల్లో ఉంచటం ఎంత అన్యాయం. అదేమంటే వాళ్ళ బాధ్యతలు తెల్సుకుంటారు చుట్టు ఉన్నవాళ్ళని చూస్తూ పిల్లలు త్వరగా నేర్చుకుంటారు అంటాడు రాజారావు.

ఈ కృత్రిమమైన జీవితం, శాంతిలేని బ్రతుకు తల్చుకుంటే ఏ విషమైనా మింగి చావాలనిపిస్తుంది. వీటన్నిటినీ భరించలేక అరుణ నిష్క్రమించింది. అతి సుకుమారంగా అపురూపంగా పెరిగిన అరుణ నిజ జీవితాన్ని తెలుసుకునేప్పటికి, ఈ భావి జీవిత బంధాలు త్రెంచుకుని ఈ లోకంలోంచి పారిపోయింది. తను ఆ ఇంటినుండి వచ్చేసిన మూడేళ్ళకి బంగారు బొమ్మలాటి సునీతని వదిలిపోయింది.

చనిపోయేముందు అరుణ వ్రాసిన ఉత్తరం ఇప్పటికి అతి జాగ్రత్తగా దాచుకుంది తను.

ప్రియాతి ప్రియమైన పద్మజకి...

"నే వ్రాస్తున్న ఈ ఉత్తరం చూసి ఆశ్చర్యపడకు: అనుక్షణం అవమానించి అనుమానించే భర్త ఎదుట నిలువలేక ఈ జీవితాన్నుండి విరమించుకున్నందుకు మన్నించు. నీకు ఎన్నోసార్లు ఆత్మహత్య మహాపాతకమని చెప్పిన నేను అదే చేసుకోబోతున్నాను. ఈ ఉత్తరం అందే సమయానికి నేను మృత్యుదేవత దగ్గరకు చేరుకుంటాను. ఏనాటికైనా నా జీవితంలో కష్టం తీరి సుఖం లభిస్తుందనుకున్నానుకాని అది నా జీవితానికి అలభ్యం అని తేలింది. చివరకు నిందలు కూడా భరించలేక నిష్కృతి కోరుకుని వెళ్ళిపోతున్నాను. నా కూతురి జీవితం ఇలా కాకుండా ఉండాలని కోరుకుంటున్నాను. అది ఇప్పుడు మా అమ్మా నాన్నల దగ్గర ఉంది. అది శాశ్వతంగా అక్కడే ఉండాలని కోరుకుంటున్నాను. ఎప్పుడేనా దాన్ని మేనత్తగా చూడకపోయినా నా స్నేహితురాలిగా అయినా చూస్తూఉంటావని తలుస్తున్నాను.

ఇట్లు అభాగ్యురాలు

నీ అరుణ.

ఇప్పటికి తన పెళ్ళై ఎనిమిదేళ్ళు. తన పిల్లలే కాన్వెంటు హాస్టల్లో ఉన్నారు. ఎన్నో మార్పులు. అన్నయ్య మోడువారిన జీవితంతో అలాగే తిరుగుతుంటాడు. పునర్వివాహ ప్రసక్తి చెయ్యనియ్యడు. శారీరక సౌఖ్యానికి ఎవరో ఒకరు దొరుకుతూనే ఉంటారు. సునీత వాళ్ళ తాత ముత్తాతల దగ్గరే ఉంటుంది సంవత్సరానికో మారైనా దాన్ని చూస్తాడో లేదో తెలీదు. అతి త్రాగుడు ఎక్కువయ్యింది. ఇంక సుగుణక్కయ్య తలచెడి పిల్లలు లేక పుట్టింటికి చేరింది. ఆమె ఆస్తికి రక్షణ లేదు. పరిమళక్కయ్య భర్త కాన్సరు వ్యాధితో సంవత్సరంలో మూడొంతులు హాస్పిటల్లోనే ఉంటాడు; ఆమె జీవితం అలా. నాన్న పక్షవాతానికి గురియై కాలూ చెయ్యి పడిపోయింది, ప్రతి కదలికకి మనిషి సహాయం కావాలి. అమ్మ ఉబ్బసం వ్యాధితో అతి భయంకరంగా పోరాడుతుంటుంది.

వీటన్నిటినీ చూస్తుంటే ఒక ప్రక్క జాలి మరో ప్రక్క వాళ్ళపాపానికి ప్రతిఫలమా? అనిపిస్తుంది. దేవతలాంటి అరుణ ఆ యింటికి కోడలై వచ్చి ప్రాణాన్ని బలిపెట్టుకుంది. సుఖంలేని ఈ బ్రతుకుల్లో ఏం ఆనందం చూస్తున్నారు, వీల్లేదు. తన జీవితంలో సగభాగం దారుణమైన జీవితం అనుభవించింది. ఇది మొదలు అలా జరగటానికి వీల్లేదు.

తన పిల్లల్ని ముందు హాస్టల్‌నుండి విడిపించాలి వాళ్ళని తన ప్రాపకంలోనే పెంచాలి. ఈ శలవులకి సునీతని ఇక్కడికి తీసుకురావాలి. మేనత్తనంటూ ఉండి అమ్మాత్రం చూడలేని తన బ్రతుకూ ఒక బ్రతుకేనా. రమేష్‌కి సునీతకి సరిపడే వయసు. వాడిని మంచి బుద్ధులతో పెంచి పెద్దచేసి సునీతని కోడలుగా చేసుకోవాలి. అమాయకంగా అతి సుకుమారంగా తమ ఇంటికివచ్చి తన అన్న అవమానాలకి అనుమానాలకి బలి అయిపోయిన అరుణ ఆత్మకి శాంతి చేకూర్చాలి. తన భర్త నెదిరించి అయినాసరే తన పిల్లల్ని తనే చూసుకోవాలి, తనే పాఠాలు నేర్పాలి. తనే వాళ్ళని స్కూల్లో దింపాలి.

ఒకవేళ ఆయన తనను వదిలేస్తానన్నాసరే తను ఇక సహించలేదు, భరించలేదు. తన కాళ్ళమీద తనుగా నిలబడే శక్తి తనకుంది ఎందుకిలా ఇన్నాళ్ళు కాళ్ళక్రింద చెప్పులా పడి భావరహితమైన జీవితం గడుపుతున్నదో తెలియదు. తన ఈ ఎదుర్కొనటం వలన ఆయన మూడువంతులు ఒప్పుకోవచ్చు లేదా ఆయనకీ తనకీ విడిపోవడమే తథ్యం. అన్యోన్యం ఆనందం లేని దాంపత్యం కన్నా అదే మేలు. ఈ క్లబ్‌లు ఈ విషయాలూ అన్నీ మానేయాలి. తన సంసారంలో ప్రతి విషయాన్నీ తనే చూసుకోవాలి. తన యీ తిరుగుబాటుకు ఆయన మూడువంతులు ఒప్పుకుతీరాలి ఈమాట మూడోసారిగా అనుకున్న తన గుండెల నగారామీద కొట్టినట్టుగ స్థిరనిర్ణయానికి వచ్చింది. ఇంక ఆ నిర్ణయం మారదు. ఒకవేళ అందుకు భిన్నంగా జరిగినా తనంత తాను బ్రతకగలదు. అందులో బాధ పరిపూర్ణంగా ఉన్నా తృప్తి దాన్ని మాపివేయగలదు. ధనికవర్గంలో పుట్టినప్రతి 'స్త్రీ' జీవితం ఇలానే ఉంటుందా? ఏమో ఆ చేదు నిజాన్ని ఎవరికివారు ఆలోచించి తెలుసుకోవలసిన విషయమే!